కోలిండియాస్థాయిలో పతకాలు సాధించాలి

మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, నవంబర్ 29 : సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న క్రీడాకారులు ఏరియాలతో సంబంధం లేకుండా కోలిండియాస్థాయిలో పతకాలు సాధించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ ఆకాంక్షించారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 91వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా గోలేటి భీమన్న క్రీడామైదానంలో శుక్రవారం నియర్ బై ఏరియా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనీయర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్‌బాబు, జనరల్ కేప్టెన్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోలేటి పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, గ్రామస్తులు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జీఎం సూచించారు. గోలేటిలో గురువారం సాయంత్రం ఆర్టీసీ అధికారులతో కలిసి జెండా ఊపి సర్వీసు ప్రారంభించారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, పీవో నరేందర్, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, ఏరియా ఇంజినీర్ భీంమ్‌రావ్‌జాడే, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, పీఈ వీరన్న, సివిల్(ఎస్ఈ) మదీనా బాషా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

ప్రకృతి అందాల పరిచయానికే ట్రెక్కింగ్

ట్రెక్కింగ్‌లో పాల్గొన్న వైద్యులు, వారి కుటుంబ సభ్యులు

హాజీపూర్, నవంబర్ 29 : మంచిర్యాల పట్టణవాసులకు ప్రకృతి అందాలను పరిచయంచేసేందుకే ఎంసీసీ క్వారీలో ట్రెక్కింగ్(4 కిలో మీటర్లు) నిర్వహిస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అత్తె సుభాష్ పేర్కొన్నారు. ఎంసీసీలోని దుర్గాదేవి దేవి ఆలయం వద్ద శుక్రవారం ఉదయం 8 గంటలకు జెండా ఊపి ట్రెక్కింగ్‌ను ప్రారంభించారు. ఆలయం నుంచి పూటవాగు వెంట ట్రెక్కింగ్ ఉంటుందని తెలిపారు. ఇందులో స్వచ్ఛమైన గాలితో పాటు, శాఖాహార, మాంసాహార జంతువులు, గడ్డి మైదానాలు, నీటి కుంటలు సైతం కనువిందు చేస్తాయన్నారు. డిసెంబర్ 4వ తేదీన జంగిల్ సఫారీని ప్రాంభించనున్నట్లు చెప్పారు. ఈ ట్రెక్కింగ్‌లో పట్టణానికి చెందిన 24 మంది వైద్యులు, వారి కటుంబ సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. వీరికి గైడ్స్‌గా పాత మంచిర్యాల బీట్ సెక్షన్ ఆఫీసర్ హతవుల్లా, పాత మంచిర్యాల బీఎఫ్‌వో రాజేందర్, తిమ్మాపూర్ బీఎఫ్‌వో సంతోష్, యూత్ హాస్టల్స్ అసోషియేషన్ నుంచి శ్యామ్ సుందర్, రవి సిరిపురం వ్యవహరించారు.

జాతరకు భారీ బందోబస్తు

కౌటాల, నవంబర్ 29 : మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే స్వయంభూ శ్రీ కంకాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ మధూకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశానుసారం ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్ఐ, 150 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, జడ్పీ పాఠశాల మైదానం, మినీ స్టేడియంలో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మందమర్రి : నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు



రెబ్బెన : ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మితో రెబ్బెన మండల నాయకులు

కోటపల్లి నుంచి మంచిర్యాలలోని దీక్షా దివస్‌కు తరలివెళ్తున్న నాయకులు

దీక్షా దివస్‌కు తరలిన నాయకులు

మందమర్రి, నవంబర్ 29 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మందమర్రి పట్టణానికి చెందిన బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వెళ్లారు. స్థానిక మార్కెట్ సమీపంలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకొని, నినాదాలు చేస్తూ మార్కెట్ నలు వీధుల్లో ర్యాలీ తీశారు. అనంతరం సింగరేణి పాఠశాల సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. పాతబస్టాం డ్ మీదుగా మంచిర్యాలకు తరలివెల్లారు. నా యకులు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ దీక్ష సబ్బండ వర్గాలను కదిలించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రె స్ ప్రభుత్వం ప్రజా కంటక, విధ్వంస పాలన సాగిస్తున్నదని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. తరలిన వారి లో బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేశ్, పట్టణాధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు బడికెల సంపత్ కుమార్, కొంగల తిరుపతి రెడ్డి, ఎండీ అబ్బాస్, బోరిగం వెంకటేశ్, మేడిపల్లి మల్లేశ్, భట్టు రాజ్‌కుమార్, ముస్తఫా, పల్లె నర్సింగ్, రాజనర్సు, రాం సురేశ్, సత్తు పోశం, వేణుగోపాల్ రెడ్డి, దుర్గయ్య, రవివర్మ, సోషల్ మీడియా పట్టణ ఇన్‌చార్జి సీపెల్లి సాగర్, మహిళా నాయకులు నిరోష, కల్లెపెల్లి సుగుణ, ఎర్ర రజిత, విజయ, సులోచన, పోశమ్మ, ఈశ్వరోజు రజిత, రమ ఉన్నారు

చెన్నూర్ రూరల్, నవంబర్ 29 : మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపు మేరకు చెన్నూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ హాజరై, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడినట్లు చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు తెలిపారు. ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన పోరాటం, ధర్నాల ఫొటోలను ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. తరలిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు మల్లెల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, అనీల్, శ్రీను, మాజీ సర్పంచ్ కృష్ణ, నాయకులు అయిత సురేశ్ రెడ్డి, రత్న సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భీమారం, నవంబర్ 29 : భీమారం నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, నాయకులు ఆత్కూరి రాము, జనంపల్లి సమ్మయ్య, జనంపల్లి తిరుపతి, దాసరి మధునయ్య, దాసరి మణిదీపక్, భూక్యా రాజునాయక్ తదితరులు తరలివెళ్లారు.

కోటపల్లి, నవంబర్ 29 : కోటపల్లి మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ.. అబద్దపు హామీలతో గద్దెనెక్కి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు ప్రజలు, రైతులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారిలో మండల నాయకులు కొట్టె నారాయణ, రాళ్లబండి శ్యాంసుందర్, ఆసంపల్లి సంపత్ కుమార్, తదితరులున్నారు.

వేమనపల్లి, నవంబర్ 29 : బీఆర్ఎస్ వేమనపల్లి మండలాధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వారిలో నాయకులు పురాణం లక్ష్మీకాంత్, కుబిడె వెంకటేశం, సుగుణాకర్, బోర్కుటి సంతోష్, మోర్ల మొండి, తలండి భీమయ్య, గోగర్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

రెబ్బెన, నవంబర్ 29 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ, జిల్లా ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్‌కు రెబ్బెన మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వారిలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులున్నారు.

జన్నారం, నవంబర్ 29 : నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ సూచనల మేరకు జన్నారం మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ధ్వర్యంలో నాయకులు ఫజల్‌ఖాన్, మున్వర్‌అలీఖాన్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, రాకేశ్, సత్యగౌడ్, జాడి గంగాధర్, జనార్దన్, కార్యకర్తలు తరలివెల్లారు.

భీమారం నుంచి వెళ్తున్న నాయకులు

జన్నారం : నిర్మల్‌లో దీక్షా దివస్‌కు వెళ్తున్న నాయకులు



చెన్నూర్ రూరల్ : దీక్ష దివాస్‌లో పాల్గొన్న నాయకులు

గూడెంకు పోటెత్తిన భక్తులు

దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు

దండేపల్లి, నవంబర్ 29 : తెలంగాణ అన్నవరంగా పేరుగాంచిన దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవాస్థానానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. కార్తీక త్రయోదశి పర్వదినం సందర్భంగా స్వామివారిని దర్శించునేందుకు ఉదయం నుంచే బారులుదీరారు. సుమారు 325 జంటలు సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. ఆలయ ఏవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

ఏఆర్‌హెడ్ క్వార్టర్స్ తనిఖీ

గౌరవ వందనం స్వీకరిస్తున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు

బెల్లంపల్లి, నవంబర్ 29 : బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సాయుధ దళ పోలీసుల సమీకరణ కవాతుకు హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనల్ డ్రిల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్‌ను పరిశీలించారు. ఆర్ఐ కార్యాలయం, ఎంవీ కార్యాలయ రికార్డులు, బెల్లఫ్ ఆర్మ్స్, స్టోర్, రికార్డులు, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్, వాటర్ ప్లాంట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఆర్ఐ వామన్‌మూర్తి, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

కనుల పండువగా కార్తీక దీపోత్సవం

రామాలయంలో శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న దంపతులు

మందమర్రి, నవంబర్ 29 : మందమర్రి పట్టణంలోని మూడోజోన్‌లో గల రామాలయంలో శుక్రవారం రాత్రి కార్తీక దీపోత్సవ వేడుకలను కనుల పండువగా నిర్వించారు. శివపార్వతుల కల్యాణ వేడుకల్లో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మందమర్రి ఏరియా జీఎం దేవేందర్, సివిల్ ఈఈ జయప్రకాశ్, కేకే 5గని ఎస్వో రమేశ్, అండర్ మేనేజర్ జశ్వంత్ దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారుల కూచిపూడి నృత్యం అలరించింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించారు.

కుష్టును నియంత్రించాలి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 29 : కృష్టు నియంత్రణకు కృషిచేయాలని ఆ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా.సుధాకర్ ఆరోగ్య పర్యవేక్షక సిబ్బందికి సూచించారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఆరోగ్య పర్యవేక్షక సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ 2 నుంచి 15 వరకు కృష్టు బాధితుల గుర్తింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్తించిన వారిని దవాఖానకు తరలించి, మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అనిత, ప్రోగ్రాం అధికారులు డా.ప్రసాద్, డా.నీతారామరాజు, డీపీఎంవో రాఘవయ్య, సీహెచ్‌వోలు వెంకటేశ్వర్, రామమేర్తి, రమేశ్, హెచ్‌వో అల్లాడి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక మాస వన భోజనాలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 29 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో వన భోజన కార్యక్రమం చేపట్టారు. ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలేమన్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. డిపో మేనేజర్ విశ్వనాథ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ప్రణీత, ప్రవీణ్, శంకరయ్య, ఆంజనేయులు తదితరులున్నారు.

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

నస్పూర్, నవంబర్ 29 : సామాజిక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మంచిర్యాలలోని లక్ష్మీనగర్ శ్రీ చైతన్య స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకు వచ్చి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ ఆయూబ్, స్కూల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్, కో ఆర్డినేటర్ నాగరాజు, జయశ్రీ, రోజారాణి, ప్రియాంక, అనగమాత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అల్పాహారం పంపిణీ

అల్పాహారం అందజేస్తున్న అనంత లక్ష్మీనాగేంద్ర

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 29 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అనంత లక్ష్మీనాగేంద్ర శుక్రవారం రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. దవాఖానలోని రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించి,ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులకు సూచించారు.

విద్యార్థుల సృజనాత్మకతను గుర్తించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 29 : విద్యార్థులు సృజనాత్మక గుర్తించి, తగిన సహాయ సహకారాలు అందించాలని ఇన్‌చార్జి డీఈవో యాదయ్య పేర్కొన్నారు. సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో రెండ్రోజులుగా కొనసాగుతున్న జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మానక్ వైజ్ఞానిక ప్రదర్శనల ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. వెంకటేశ్వర్లు, ఊశన్న, నరసింహాచారి, జిల్లా సైన్స్ అధికారి మధూకర్, ఆసిఫాబాద్ ఎంఈవో సుభాష్, పాఠశాల ప్రిన్సిపాల్ త్రిష, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దేవ భూషణం, చిలుకూరి రాధాకృష్ణ, రవీందర్, జంగు, గోపాల్ తదితరులున్నారు.

పశుసంపద పెంచుకోవాలి

పెంచికల్‌పేట్, నవంబర్ 29 : పశు సంపద సమృద్ధిగా పెంచుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పశు వైద్యాధికారి సురేశ్ కుమార్ రైతులకు సూచించారు. 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమంలో భాగంగా మండలంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశుగణన చేస్తున్న ఎన్యూమరేటర్‌ను కలిసి, సేకరిస్తున్న సమాచారం పరిశీలించారు. ప్రతి యజమానీ ఎన్యూమరేటర్‌కు పశుసంపద వివరాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం పశు వైద్యశాలను సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. పశు వైద్యాధికారి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల పశు వైద్యాధికారి రాకేశ్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సురేశ్, సిబ్బంది శివ, పశుగణన ఎన్యూమరేటర్ శేఖర్, రైతులు పాల్గొన్నారు.

ఇద్దరి రిమాండ్

కోటపల్లి, నవంబర్ 29 : కోటపల్లి మండం సర్వాయిపేట అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చిన వేటగాళ్లు సర్వాయిపేట గ్రామానికి చెందిన సప్ప సురేశ్, దుర్గం శంకర్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు రేంజర్ సదానందం తెలిపారు. 15వ తేదీన వణ్యప్రాణుల వేట కోసం అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చగా, వారిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వివరించారు. శుక్రవారం ఇద్దరి చెన్నూర్ కోర్టులో హాజరుపర్చగా, 12 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పును వెలిపరిచినట్లు తెలిపారు. డిప్యూటీ రేంజర్ లావణ్య, బీట్ అధికారి అనిల్‌కుమార్, యానిమల్ ట్రాకర్, బేస్‌క్యాంప్ సిబ్బందిని రేంజర్ అభినందించారు.

ఫొటోగ్రాఫర్‌కు అరుదైన గౌరవం

సీసీసీ నస్పూర్, నవంబర్ 29 : మంచిర్యాల జిల్లాలో ఫొటోగ్రఫీ రంగంలో తనకంటూ ప్రత్యేకతను కలిగిన పీ సంపత్‌కుమార్‌కు అరుదైన గౌరవం లభించింది. బతుకమ్మపై ఆరేళ్లుగా ఫొటోగ్రఫీ ద్వారా చేస్తున్న కృషికి గుర్తింపు దొరికింది. అమెరికాలోని ప్రఖ్యాత ఇమేజ్ కౌలిగ్ సొసైటీ ఫెలోషిప్ ఇన్ ఇమేజ్‌కు ఎంపిక చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 30న ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నారు. పలువురు ఫొటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

12 మందికి కు.ని శస్త్రచికిత్స

మంచిర్యాల అర్బన్, నవంబర్ 29 : మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానలో 12 మందికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేసినట్లు డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మగవారి పాత్ర కుటుంబ నియంత్రణలో ఎంతో ముందుంటుందన్నారు. ఇది చాలా చిన్న శస్త్రచికిత్స అని, చికిత్స అనంతరం 5 నిమిషాల్లో ఇంటికి వెళ్లవచ్చని తెలిపారు. స్త్రీలకు ట్యాబెక్టమి శస్త్రచికిత్స చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో అనిత, ప్రోగ్రాం అధికారులు కృపాబాయి, రవీంద్ర ప్రసాద్, పీపీ యునిట్ సిబ్బంది, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరసన

కోటపల్లి, నవంబర్ 29 : ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ కోటపల్లి మండలంలోని సమగ్ర శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న ఎంఐఎస్, సీసీవో, సీఆర్పీలు, పీటీఐ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. అధికారంలోని రాకముందు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. సీఎంగా బాధ్యతలు స్వీకరించి ఏడాది గడుస్తున్నా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.

కోటపల్లి ఇన్‌చార్జి ఎంపీడీవోగా లక్ష్మయ్య

కోటపల్లి, నవంబర్ 29 : కోటపల్లి ఇన్‌చార్జి ఎంపీడీవోగా అల్లూరి లక్ష్మయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జిగా విధులు నిర్వర్తిస్తున్న ఎంపీవో సత్యనారాయణ స్థానంలో కాసిపేట ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మయ్యకు బాధ్యతలు అప్పగించారు. సిబ్బంది, మండల నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, మంత్రి రామయ్య, పెద్దింటి పున్నంచంద్, లక్ష్మణ్ సన్మానించారు.

దరఖాస్తుల స్వీకరణ

నస్పూర్, నవంబర్ 29 : 2024 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే మైనార్టీ విద్యార్థులు ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ సంక్షేమ శాఖ జి ల్లా అధికారి నీరటి రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 31వ తేదీలోగా ధ్రువపత్రాలతో www. telanganaepass.cgg.gov.in లో దరఖాసుత చేసుకోవాలని సూచించారు.

రేపు సంజీవ్ సంస్మరణ సభ

కోటపల్లి/బెజ్జూర్, నవంబర్ 29 : ఉట్నూర్‌లోని కుమ్రం భీం కాంప్లెక్స్ మీటింగ్ హాల్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న ఆదివాసీ ఉద్యమ నేత ఉయిక సంజీవ్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్, జిల్లా సెక్రటరీ బక్కయ్య కోరారు. కోటపల్లి, బెజ్జూర్‌లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వీరు మాట్లాడారు. సభకు జిల్లాలోని నలుమూలల నుంచి గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులు హాజరుకావాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు బండి రమేశ్, కోశాధికారి పెద్దల వెంకటేశ్, నాయకులు చెడంక మాంతయ్య, దుగ్నె జైలు, కొమురెల్లి విజయ్, అశోక్, ఆదివాసీ నాయకులు సిడాం సకారాం, తిరుపతి, శంకర్, సత్తయ్య, శ్రీను, శంకర్, సతీశ్, శంకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వాకర్‌రావు, చిన్నయ్యను దవాఖానను నుంచి బలవంతంగా బయటికి తీసుకువచ్చి వాహనం ఎక్కిస్తున్న ఏసీపీ ప్రకాశ్



కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య

బీఆర్ఎస్ అంటే భయమెందుకు?

- దీక్షా దివస్ ఫ్లెక్సీల తొలగింపు
- దవాఖానలో పండ్ల పంపిణీని అడ్డుకున్న వైనం
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు
- అడుగడుగునా పోలీసుల పహారా

నస్పూర్‌లో అర్ధరాత్రి బీఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మంచిర్యాల, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/మంచిర్యాలటౌన్, నవంబర్ 29 : దీక్షాదివస్‌ను పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే నస్పూర్, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, తోరణాలు ఏర్పాటు చేయగా, అర్ధరాత్రి మున్సిపల్ సిబ్బంది తొలగించడంపై రాజకీయ దుమారం రేగింది. కాంగ్రెస్ లీడర్లు మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి ఫ్లెక్సీలు, జెండాలను తొలగించారనే ఆరోపణలు వినిపించాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం అంటేనే కాంగ్రెస్ పార్టీకి భయమెందుకని పలువురు చర్చించుకోవడం కనిపించింది. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం దీక్షాదివస్‌ను పురస్కరించుకొని మంచిర్యాల జనరల్ దవాఖానలో బీఆర్ఎస్ నాయకులు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, దీక్షా దివస్ జిల్లా ఇన్‌చార్జి తుల ఉమ పండ్ల పంపిణీ చేస్తుంటే పోలీసులు వచ్చి అడ్డుకున్నారు. దవాఖాన లోపలికి రావడం వల్ల రోగులకు ఇబ్బంది అవుతుందని, ఎవరైనా నలుగురు ఉండి... మిగిలిన వారంతా బయటికి వెళ్లాలంటూ ఏసీపీ ప్రకాశ్ బీఆర్ఎస్ నాయకులకు చెప్పారు. ఈ క్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీఆర్ఎస్ లీడర్ విజిత్‌రావు పోలీసుల తీరుపై మండిపడ్డారు. కనీసం పేదలకు పండ్లు పంపిణీ చేయనీయరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ చెప్పిందని పోలీసులు వచ్చి అడ్డుకోవడం సరికాదని నిలదీశారు. చిటికలు వేస్తూ బయటికి వెళ్లమని చెప్పడం ఏమిటంటూ ఏసీపీని ప్రశ్నించారు. అంతగా ఇబ్బంది ఉంటే ఎస్ఐని పంపించినా వెళ్లిపోయేవారమని, దానికి ఏసీపీ రావాల్సిన అవసరం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. పేదలకు పండ్లు పంచే స్వేచ్ఛ కూడా కాంగ్రెస్ సర్కారు లో లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే నెల 8వ తేదీన ముఖ్యమంత్రి రే